క్లుప్తంగా

పెండింగ్ డీఏలను విడుదల చేయాలి



నిజామాబాద్‌నాగారం: ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని సంఘ కార్యాలయంలో బుధవారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలక్షన్ కమిషన్ అనుమతి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం డీఏలను విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సంఘ ప్రతినిధులు మదన్మోహన్, భోజారావు, సిర్ప హనుమాండ్లు, బన్సీలాల్, రాధాకిషన్, రాజేందర్, పూర్ణచంద్రరావు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

బీజేపీది ప్రజావ్యతిరేక పాలన



ఖలీల్‌వాడి: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుందని, రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని టీడీఎస్ఎఫ్ (తెలంగాణ సోషల్ డెమోక్రటిక్ ఫోరం) రాష్ట్ర కన్వీనర్ వినాయక్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ఎన్ఆర్ భవన్‌లో బుధవారం జిల్లా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు పాటిస్తూ, ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. ప్రస్తుతం దేశం మతతత్వ విద్వేష రాజకీయాలతో అట్టుడుకుతుందన్నారు. అందుకోసం ప్రజలను విద్యార్థులను యువతను కార్మికులను రైతాంగాన్ని చైతన్యం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అందులో భాగంగా ఈనెల 27న జిల్లా కేంద్రంలో సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. చైర్మన్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, టీడీఎస్ఎఫ్ రాష్ట్ర సమన్వయకర్త నైనాల గోవర్ధన్, కోకన్వీనర్లు హన్మేష్, చలపతిరావు, జానకిరాములు, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, పాపయ్య, నరేందర్, వెంకన్న, సుధాకర్, ఓమయ్య, భూమయ్య పాల్గొన్నారు.

పంటనష్ట పరిహారాన్ని చెల్లించాలి



ఖలీల్‌వాడి: జిల్లాలో ఇటీవల కురిసిన వడగండ్ల వానకు వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని, బాధిత రైతులకు పంట నష్టపరిహారం అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు పేర్కొన్నారు. నగరంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ అధికారులు వెంటనే సర్వేలు నిర్వహించి పరిహారాన్ని లెక్కగట్టి రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. తిరిగి వారు పంటలు వేసుకోవటానికి రుణాలను మంజూరు చేయాలన్నారు. నాయకులు పెద్ది వెంకట్ రాములు, వెంకటేష్, నూర్జహాన్ పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సీడీ జిల్లా నోడల్ అధికారి, జిల్లా మానసిక వైద్య నిపుణులు రవితేజ మాట్లాడుతూ.. మానసిక ఒత్తిడిని జయిస్తేనే ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. చక్కని ప్రణాళిక, తనపై తనకు నమ్మకాన్ని పెంచుకున్నప్పుడే మానసిక ఒత్తిడికి గురికాకుండా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. మొబైల్ ఫోన్ వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు. గురుకుల విద్యాసంస్థల జిల్లా కోఆర్డినేటర్ సంగీత, ఎన్‌సీడీ జిల్లా కోఆర్డినేటర్ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది వేణుగోపాల్, స్వామి సులోచన, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్‌కు సర్వం సిద్ధం

- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం
- నేడు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్న ముస్లింలు



ఖిల్లా ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన టెంట్లు

నిజామాబాద్ సిటీ: జిల్లాలో గురువారం ముస్లింలు రంజాన్ పండుగను నిర్వహించనున్నారు. సోమవారం అమావాస్య వెళ్లిపోవటంతో నెలవంక కనిపించింది. దీంతో ఈద్ ఉల్ ఫిత్ర్(రంజాన్ పండుగ) గురువారం జరుపుకోవాలని ముస్లిం మతపెద్దల (నెలవంక నిర్ధారణ కమిటీ) నుంచి వచ్చిన ఆదేశాలతో జిల్లాలో నేడు రంజాన్ పండుగ జరుపుకోనున్నారు. ఈనేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా బుధవారం అన్ని మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇక నేడు జిల్లా అంతటా ముస్లింలు ఈద్గాలలో చేసే ప్రత్యేక సామూహిక ప్రార్థనల కోసం ప్రభుత్వ యంత్రాంగం టెంట్లు, షామియాలు వేయించారు. జిల్లా కేంద్రంలోని ఖిల్లా ప్రాంతంలో కొత్త ఈద్గాలో ఉదయం 8.30 గంటలకు, గాంధీచౌక్‌లోని ఖచ్చియాన్ మజీద్, బోధన్ రోడ్డు పాత ఈద్గాలో ఉదయం 8గంటలకు, ధర్మపురి హిల్స్‌లోని మదీనా ఈద్గాలో ఉదయం 9.30 గంటలకు, అదే ప్రాంతంలో గల అహెలీ హదీస్ ఈద్గాలో ఉదయం 7గంటలకు సామూహిక ప్రత్యేక ప్రార్థనలు జరుగనున్నాయి.

సందడిగా నెహ్రూపార్క్..

రంజాన్ పండుగ నేపథ్యంలో నగరంలోని నెహ్రూ పార్కు, గాంధీచౌక్‌లో ఫుట్‌పాత్ వ్యాపారాలు ఊపందుకున్నాయి. రంజాన్ మాసం మొదలైన నాటి నుంచి ఈ ప్రాంతాలన్ని పగలు, రాత్రి అనే తేడా లేకుండా నిత్యం కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. అలాగే షీర్‌కుర్మా పాయసం తీసుకునే పాత్రలు, సెమియాలు, డ్రైఫ్రూట్స్, అత్తర్లు, కాస్మెటిక్ వస్తువుల అమ్మకాలు జోరుగా సాగాయి. నగర ప్రజలతోపాటు, నిజామాబాద్ చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ముస్లింలు సైతం ఇక్కడికి వచ్చి పండుగ సామగ్రిని కొనుగోలు చేస్తున్నారు. ఈసందర్భంగా పోలీసులు ట్రాఫిక్‌జామ్ కాకుండా తగిన ఏర్పాట్లు చేశారు. రంజాన్ సందర్భంగా ప్రతి ఇంట్లో ప్రత్యేక వంటకాలు, విభిన్న రుచులతో కూడిన పదార్థాలు తయారు చేసుకుంటారు. ఉదయం నుంచి రాత్రివరకు ఉపవాసాలు ఉన్నవారు సాయంత్రం మాంసంతో తయారుచేసిన హలీంలను స్వీకరిస్తారు. మాంసాహారం తీసుకోనివారికి దహీవడల హోటల్స్ వారు అందుబాటులో ఉంచారు.



కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న నెహ్రూపార్క్



పండుగ సందర్భంగా సామగ్రిని కొనుగోలు చేస్తున్న ముస్లిం మహిళలు

వైభవంగా శివపార్వతుల కల్యాణం



డిచ్‌పల్లి: మండలంలోని దూస్‌గాం గ్రామంలో నవనాథ సిద్ధేశ్వర ఆలయం జాతర వేడుకల్లో భాగంగా బుధవారం శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారికి కానుకలు సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. పురోహితులు ఓంకార్ శర్మ, కాళిదాసుశర్మ, ప్రసాద్‌రావు, ప్రవీణ్‌శర్మ, దేవీదాస్‌రావు, మాజీ సర్పంచ్ శివారెడ్డి, ఉప సర్పంచ్ సురేష్ పాల్గొన్నారు.

లింగేశ్వరాలయంలో ఎమ్మెల్యే పూజలు



జక్రాన్‌పల్లి: మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో శివ లింగేశ్వర ఆలయంలో బుధవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు. నాయకులు ముస్కు సాయరెడ్డి, సాయిరెడ్డి, చిన్నారెడ్డి, నరేష్, వినోద్, వసంత్‌రావు, లక్ష్మణ్, కైలాస్ పాల్గొన్నారు.

ఘనంగా మండల పూజ

నిజామాబాద్ సిటీ: కోటగల్లి భక్త మార్కండేయ మందిరంలో బుధవారం మండల పూజ, యజ్ఞ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మందిరం పునర్నిర్మాణంలో భాగంగా 41 రోజుల క్రితం ఆలయంలో భక్త మార్కండేయ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈసందర్భంగా మండల పూజ, యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎంపీ ధర్మపురి అర్వింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీ మాట్లాడుతూ.. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆలయాల అభివృద్ధికి సమానంగా నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ధన్‌పాల్ మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. పద్మశాలి సంఘ ప్రతినిధులు గుజ్జెటి నర్సయ్య, మురళీ, మోహన్, దాస్, నర్సింలు, అర్చకులు చౌట్‌పల్లి ప్రసాద్, వాసం రవీందర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం



నరేంద్ర మహరాజ్ పాదుకల ఊరేగింపు



నిజామాబాద్ సిటీ: నగరంలో బుధవారం జగద్గురు స్వామి నరేంద్రచార్యజీ మహరాజ్ పుణ్య పాదుకల ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొని స్వామి వారి పాదుకలను దర్శించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నరేంద్ర మహరాజ్ దైవ స్వరూపులన్నారు. అనంతరం జిల్లా సేవా సమితి ఆధ్వర్యంలో పేద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చే శారు. నాగోళ్ల లక్ష్మి నారాయణ, పంచారెడ్డి ప్రవళిక శ్రీధర్, ఇల్లేందుల మమతా ప్రభాకర్, భాస్కర్, ఆనంద్, కృష్ణ, మురళి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

దుబ్బా ప్రాంతంలో బుధవారం అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి ఎమ్మెల్యే ధన్‌పాల్ భూమిపూజ చేశారు. ఆలయ నిర్మాణానికి తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సుక్క మధు, వెల్డింగ్ నారాయణ, నాయకులు సురేష్ బాబు,ఆనంద్, పవన్ ముందడ, కృష్ణ, మురళి, సతీష్ పాల్గొన్నారు.

బడా రాంమందిరంలో అన్నదానం



నిజామాబాద్ సిటీ: నగరంలోని బ్రహ్మపురి(గాజుల్‌పేట్) బడా రాంమందిరంలో బుధవారం దేవాదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. బుధవారం నుంచి శ్రీ రామ నవమి వరకు 9రోజుల పాటు ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుందని బడా రాం మందిర్ ఫిట్‌పర్సన్ వేణు తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ ప్రశాంత్‌కుమార్, అటెండర్ నాగరాజు, ఇందూరు బ్రాహ్మణ సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

పుస్తకావిష్కరణ



నిజామాబాద్‌అర్బన్/నిజామాబాద్ సిటీ: నగరంలోని నిర్మల్ హృదయ పాఠశాలలో బుధవారం ప్రముఖ రచయిత అన్నందాస్ జ్యోతి రచించిన 'తెలంగాణ జనజీవన చిత్రణ' అనే పుస్తకాన్ని డీఈవో దుర్గాప్రసాద్, తెయూ ప్రొఫెసర్ సిహెచ్ లక్ష్మణ చక్రవర్తిలు ఆవిష్కరించారు. డీఈవో మాట్లాడుతూ.. ఈ పుస్తకంను ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వర్‌గౌడ్, గౌరవ అధ్యక్షుడు శంకర్, రమణాచారి, కొండ ఆశన్న, రూప్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



సిరికొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌గా పాల శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయనను ఉపాధ్యాయులు గంగాప్రసాద్ తదితరులు సన్మానించారు.

కానూరి వర్ధంతి సభ

సిరికొండ: మండలంలోని రావుట్ల గ్రామంలో బుధవారం సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో



ఉద్యమ నాయకుడు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకుడు కానూరి వెంకటేశ్వర్‌రావు వర్ధంతి సభ నిర్వహించారు. ఈసందర్భంగా కానూరి చిత్రపటానికి రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు రామకృష్ణ, దేవరాం, గోదావరి, రమ, నర్సవ్వ,రమేష్,బాబన్న,దామోదర్, లింబాద్రి ఉన్నారు.

దుకాణం కోసం చెట్ల నరికివేత



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని కంఠేశ్వర్‌లో కొత్తగా చెప్పుల దుకాణం ఏర్పాటు చేస్తున్నారు. దీంతో దుకాణం ఎదుట ఉన్న చెట్లను వ్యాపారి గుట్టుచప్పుడు నరికివేశారు. దీంతో దుకాణ నిర్వాహకుల తీరుపై నగరవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రంజాన్ కిట్ల పంపిణీ



సిరికొండ: మండల కేంద్రంలోని కిడ్స్‌పార్క్ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు రంజాన్ కిట్లను పాఠశాల యాజమాన్యం పంపిణీ చేసింది. పాఠశాల కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్, హెచ్ఎం సయ్యద్ ఆసిఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్రోచర్స్ ఆవిష్కరణ



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీ ఎదుట బుధవారం జార్జిరెడ్డి వర్ధంతి సభల బ్రోచర్స్‌ను పీడీఎస్‌యూ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ.. వారం రోజుల పాటు నిర్వహించే జార్జిరెడ్డి వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు ప్రిన్స్, అక్షయ్, అనూష, నవ్య, వివేక వర్ధిని, రేణుక, మహేష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

పచ్చలనడ్కుడలో పోలీసు కళాజాత

వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ గ్రామంలో బుధవారం పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమం నిర్వహించారు. నాటిక, పాటలతో పలు అంశాలపై వారు ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్సై వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ, హెల్మెట్ తప్పకుండా ధరించాలన్నారు. మహిళల భద్రతకు షీటీమ్ రక్షణ కల్పిస్తోందన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసానికి గురైతే 1930 నంబరుకు ఫోన్ చేయాలన్నారు.

నేటి చిత్రం..



డ్రెయినేజీని శుభ్రం చేయండి

నగరంలోని మనోరమ ఆస్పత్రి పక్కన గల పెద్ద డ్రెయినేజీ వ్యర్థాలు, ప్లాస్టిక్‌కవర్లు, బాటిళ్లతో నిండిపోయింది. దీంతో మురికినీరు ప్రవాహం అంతంతమాత్రంగా పోవడంతో పరిసరాల్లో దుర్వాసన వస్తోంది. మున్సిపల్ అధికారులు స్పందించి వ్యర్థాలను తొలగించి, మురుగునీరు సక్రమంగా పోయేవిధంగా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

పంటకు మద్దతు ధర, బోనస్ చెల్లించాలి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వరరావు, నాయకులు

ఖలీల్‌వాడి: రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి, పంటకు మద్దతు ధరలతో పాటు బోనస్ ధరను చెల్లించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వరరావు, నాయకులు ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు. నగరంలో బుధవారం ఏఐకేఎంఎస్(అఖిల భారత రైతు కూలీ సంఘం) రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం వారు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి ధాన్యంను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను అమలుపరచడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతుధరతో పాటు రైతుకు రూ. 500 బోనసును చెల్లిస్తామని చెప్పి, అమలు చేయడంలేదన్నారు. వెంటనే ఈ సీజన్ నుంచే బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పంటలు ఎండిపోయిన రైతులకు, అకాల వర్షాలకు పంట దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈనెల 10నుంచి 20వరకు మండల, డివిజన్, జిల్లాస్థాయిలో ఆందోళనలకు పిలుపునిచ్చామన్నారు. నాయకులు వెంకన్న, వేల్పూర్ భూమయ్య, సత్యం, రాజు, డేవిడ్ కుమార్, నందగిరి వెంకటేశ్వర్లు, సాయిరెడ్డి, లాల్‌కుమార్ పాల్గొన్నారు.

ఉగాది పురస్కారాల ప్రదానం



మాట్లాడుతున్న జెడ్పీచైర్మన్ విఠల్‌రావు

నిజామాబాద్ సిటీ: నగరంలోని క్యూరియస్ తైక్వాండో అకాడమీలో బుధవారం విశ్వతేజస్ సంస్థ ఆధ్వర్యంలో పలువురికి ఉగాది పురస్కారాలు ప్రదానం చేశారు. కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి, మాట్లాడారు. పురస్కారాలకు ఎంపికైన కళాకారులందరూ ఎంతో గొప్పవారన్నారు. నిర్వాహకులు మేజిషియన్ వేదాంతం రంగనాథచార్యులు, తిరునగరి శ్రీహరిలను అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహుతులను అలరించాయి. అనంతరం కవి తొగర్ల సురేష్ రచించిన తాపత్రయం పుస్తకాన్ని జెడ్పీ చైర్మన్ ఆవిష్కరించి, కళాకారులను, విద్యావేత్తలను సత్కరించారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



సిరికొండ: మండలంలోని గోప్యతండాలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుక్య సంతోష్‌నాయక్ ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లింలు కరీం, ఖాసీం, మౌలా పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,000	వెండి (కిలో)	85,000
22 క్యారెట్స్	68,265	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	30	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
జీరకాయ	30	50	దోసకాయ	15	30
దొండకాయ	20	40	ఆలుగడ్డ	16	30
బీర్నినుకాయ	30	60	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	30	50
వంకాయ	40	60	బీట్‌రూట్	20	40
పాలకూర	15	30	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	గీతాంజలి మళ్ళీ వచ్చింది-10.40 టిల్లు స్క్వేర్(తెలుగు)-1.30,10.40 ది ఫ్యామిలీ స్టార్(తెలుగు)-4.20,7.30
స్క్రీన్-2	లవ్‌గురు(తెలుగు)-10.30,10.30 గీతాంజలి మళ్ళీ వచ్చింది (తెలుగు)-1.30,7.35 బడే మియా చోటే మియా(హిందీ)-4.30
స్క్రీన్-3	మైదాన్(హిందీ)-1.20,7.20 మంజుమ్మల్ బాయ్స్(తెలుగు)-4.45 బడే మియా చోటే మియా(హిందీ)-10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	మైదాన్(హిందీ)-9.15 ది ఫ్యామిలీ స్టార్(తెలుగు)-1.05,10.30 టిల్లు స్క్వేర్(తెలుగు)-4.30,7.30
స్క్రీన్-2	బడే మియా చోటే మియా-10.00,7.05 గాడ్జిల్లా ఎక్స్ కాంగ్(3డీ)-1.30 గీతాంజలి మళ్ళీ వచ్చింది -4.05 బడే మియా చోటే మియా (3డీహిందీ)-10.35
స్క్రీన్-3	లవ్‌గురు(తెలుగు)-10.15 ,7.15 మంజుమ్మల్ బాయ్స్-1.25,4.20గీతాంజలి మళ్ళీ వచ్చింది -10.25
స్క్రీన్ -4	లవ్‌గురు(తెలుగు)-12.40 మైదాన్(హిందీ)-3.45,10.10 శ్రీరంగనీతులు-(తెలుగు)-7.30
దేవి	టిల్లు స్క్వేర్ (తెలుగు)
నటరాజ్	బడే మియా చోటే మియా(హిందీ)-11.00 6.00
	మైదాన్(హిందీ)-2.00 6.00
లలితామహల్	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు)
విజయ్	గీతాంజలి మళ్ళీ వచ్చింది(తెలుగు)

అధికారులకు వినతి

రుద్రూర్: కోటగిరి మండలంలో సన్‌ఫ్లవర్ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మండల తహసీల్దార్ సునీతకు, వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రావుకు వినతిపత్రాలు అందచేశారు. రైతులు సాయిలు, గజేందర్, శంకర్, హన్మాండ్లు, గంగారాం ఉన్నారు.